# భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

## కేంద్ర కమిటి

## మహత్తర సాంస్కృతిక విప్లవం మరియు చారిత్రాత్మక నక్సల్బరి సాయుధ తిరుగుబాటుకు చెందిన 50వ వార్షికోత్సవాలను , ప్రపంచాన్ని కుదిపివేసిన రష్యన్ సోషలిస్టు విప్లవ శతాబ్ది వార్షికోత్సవాలను, అంతర్జాతీయ కార్మిక వర్గ మార్క్సిస్టు మహోపాధ్యాయులు కార్ల్ మార్క్స్ ద్వి శతాబ్ది జయంతి ఉత్సవాలను గొప్ప విప్లవోత్సాహంతో , విప్లవ స్ఫూర్తితో నిర్వహించండి!

**ప్రియమైన కామ్రేడ్స్, భారత విప్లవ శ్రేయోభిలాషులారా, కార్మికులారా, రైతులారా, శ్రమజీవులారా!**

చాలా కొద్ది సమయావధి లోనే మనం చారిత్రకంగా ఎంతో ప్రాముఖ్యతకలిగిన నాలుగు ప్రపంచ కార్మికవర్గ దినోత్సవాలను జరుపుకోబోతున్నాము. ఈ సంవత్సరం యాభైయేళ్లు పూర్తి చేసుకోబోతున్న మహత్తర శ్రామిక వర్గ సాంస్కృతిక విప్లవం మావో , చైనా కమ్యూనిస్టు పార్టీల నాయకత్వంలో సోషలిస్టు చైనాలో ఎగిసిపడిన అపూర్వమైన విప్లవ ప్రజా ప్రభంజనం. అది సాంస్కృతిక ఉపరితలం లోని ప్రతియొక్క రంగాన్ని ఆ దేశపు సోషలిస్టు ఆర్థిక పునాదికి అనుగుణంగా మలచటానికి సకల బూర్జువా తదితర ప్రతిక్రియావాద సంస్కృతికి వ్యతిరేకంగా విశాల శ్రామిక జన బాహుళ్యాన్ని కదిలించింది. తిష్ట వేసుకుని కూర్చున్న పెట్టుబడిదారీ మార్గీయులపై అది తీవ్ర పోరాటం చేసింది. గ్రేట్ డిబేట్ కాలంలో జరిగిన రివిజనిస్టు వ్యతిరేక పోరాటానికి అది కొనసాగింపు. చైనా విప్లవ అభివృద్ధిలో అది ఒక నూతన దశ.సోషలిజాన్ని నిర్మించి , సుదృఢం గావించి పటిష్ఠపరచడం ద్వారా కమ్యూనిజానికి చేరుకునే మార్గంలో ఎన్నో సాంస్కృతిక విప్లవాలు అవసరమౌతాయనే మావో బోధనను అది బలపరిచింది.అంతర్జాతీయంగా చూస్తే , ఎన్నో దేశాల్లోని కమ్యూనిస్టు ఉద్యమాల్లో రివిజనిజంతో నిర్ణయాత్మకంగా తెగతెంపులు చేసుకోవటానికి పరిస్థితులను , సందర్భాన్ని అది కలుగజేసింది. ఎన్నో దేశాల్లో ఎంఎల్ పార్టీలు ఏర్పాటు కావటానికి, సాయుధ రైతాంగ విప్లవ పోరాటాల వెల్లువ తలెత్తడానికి దారితీసింది. భారత దేశంలో యాభై వసంతాలు జరుపుకోబోతున్న గొప్ప నక్సల్బరి రైతాంగ విప్లవ సాయుధ తిరుగుబాటు శ్రామిక వర్గ సాంస్కృతిక విప్లవంతోనే ప్రభావితమైంది , ప్రేరణ పొందింది. సిపిఐ (మావోయిస్టు) సంస్థాపకులు, గొప్ప నాయకులైన కా. సిఎం, కేసి లలో ఒకరైన కా. చారు మజుందార్ నాయకత్వంలో నూతన దారులు వేసిన ఉద్యమంనక్సల్బరి ఉద్యమం. మన దేశపు ప్రజాస్వామిక విప్లవ చరిత్రలో అది ఒక నూతన అధ్యాయానికి నాంది.రష్యా సోషలిస్టు విప్లవ విజయపు శతాబ్ది కూడా దగ్గర పడుతోంది. అది కా. లెనిన్ , స్టాలిన్ ల

నాయకత్వంలోరష్యన్ పెట్టుబడిదారీ వర్గం , భూస్వామ్య వర్గాల రాజకీయ అధికారాన్ని సాయిధ తిరుగుబాటు ద్వారా కూలదోసి మొట్ట మొదటి సారిగా కార్మికుల, శ్రమజీవుల నూతన రాజ్యాన్ని ఏర్పాటు చేసింది.అది సోషలిజాన్ని నిర్మించే కర్తవ్యాన్ని చేపట్టి , సోషలిస్టు వ్యవస్థ కోసం పునాదులు వేసి , కమ్యూనిజం వైపు పయనించడానికి మార్గం వేసింది. సరియైన కార్మిక వర్గ సిద్ధాంతమైన మార్క్సిజం , సరియైన కార్మిక వర్గ పార్టీలు బొల్షివిక్ విప్లవానికి మార్గ నిర్దేశనం చేశాయి. అది సరియైన వ్యూహం , ఎత్తుగడలను అనుసరిస్తూ దేశంలోనూ , పార్టీలోనూ అతివాదానికి , మితవాదానికి వ్యతిరేకంగా నిరంతరం పోరాటం చేసింది. సోషలిజపు నిర్మాణంలోనూ , దేశంలో అంతర్గతంగానూ , అంతర్జాతీయంగానూ, మార్క్సిజం ఒక నూతన , ఉన్నత దశకు , అంటే లెనినిజానికి లేదా మార్క్సిజం-లెనినిజానికి చేరుకున్నది. కార్మిక వర్గ సిద్ధాంతం, రాజకీయాలు, శాస్త్రీయ సోషలిజాల రూపకర్త , పూర్తిగా నూతనమైనది , సంపూర్ణంగా శాస్త్రీయమైనది అయిన సిద్ధాంతాన్ని, పద్ధతినీ ఆవిష్కరించిన గొప్ప విప్లవ తత్వవేత్త అయిన కార్ల్ మార్క్స్ ద్విశతాబ్ది జన్మదినం కూడా సమీపిస్తున్నది. మానవ జాతికి మార్క్స్ ఒక నూతన మార్గాన్ని చూపించాడు. అది కఠినమైన వర్గ పోరాటంలో , బూర్జువా, పెట్టి-బూర్జువా సిద్ధాంతం , ఆర్థికం , రాజకీయాలు , సంస్కృతి కి వ్యతిరేకంగా , కార్మిక వర్గ ఉద్యమంలో అతి , మిత వాదాలకు వ్యతిరేకంగా చేసిన పోరాటంలో వికసించింది , అభివృద్ధి చెందింది. వేలాది సంవత్సరాల పాటు వర్గ దోపిడీ, పీడనలకు గురవుతున్న మానవ సమాజానికి ఒక నూతన యుగారంభం అయ్యింది. ఒక వర్గ రహిత సమాజానికి, అంటే స్వేచ్ఛతో కూడిన సమాజానికి పరిణామం చెందే ఒక వాస్తవ అవకాశం కలిగింది.

పెట్టుబడిదారీ విధానం వల్ల జనించిన వేతన బానిసత్వానికీ , దోపిడీకి , అణచివేతకు , ఆధిపత్యానికి , పేదరికానికి , వివక్షకు, అసమానతలకు , సంక్షోభాలకు , యుద్ధాలకు ఏకైక ప్రత్యామ్నాయం సోషలిజం , కమ్యూనిజమేననే నిర్వివాదమైన సత్యాన్ని ఎలుగెత్తి చాటడానికి ఈ ఉత్సవాలు ముఖ్యమైన సందర్భాలు. పెట్టుబడికి వ్యతిరేకంగా చేసే పోరాటంలో పెట్టుబడికి పాతరపెట్టే కార్మిక వర్గం వర్గరహిత సమాజం వైపు చేసే పయనంలో సోషలిజాన్ని నిర్మించే క్రమంలో పాత కుళ్ళిపోయిన సామాజిక సంబంధాలను పాతి పెట్టి వాటి స్థానంలో కొత్త సంబంధాలను నెలకొల్పుతాయని, ఆ రకంగా మానవ జాతి చరిత్ర పూర్వ దశను అంతం చేసి నిజమైన చరిత్ర మొదలయ్యేలా చేస్తుందని మళ్ళీ ఒక సారి ప్రకటించడానికి ఇవి సందర్భాలు. పెట్టుబడిదారీ విధానం శాశ్వతమైనదనీ , కమ్యూనిజానికి కాలం చెల్లిందనీ అనేవాళ్ళు మానవాళి తన ఉనికిలోని అత్యంత సుదీర్ఘ కాలం వర్గ రహిత సమాజం లోనే గడిపిందనీ , వర్గ రహిత సమాజం నుంచే బయటకు వచ్చిందనీ , మళ్ళీ ఒక సారి చరిత్రలో అతి నూతనమైనదీ , చివరిదీ , విప్లవకరమైనదీ అయిన కార్మిక వర్గ నాయకత్వంలో వరుసగా ఉన్నత దశల ద్వారా వర్గ రహిత సమాజం లోకి ప్రవేశిస్తుందని మరిచిపోతారు. సోవియట్ , చైనా సోషలిస్టు సమాజాలు పడిపోవడాన్ని మాత్రమే చూపించే వారు బూర్జువాజీ కూడా భూస్వామ్య వర్గం పై అంతిమ విజయం సాధించే ముందు ఎన్నో శతాబ్దాల పాటు ఎన్నో

అపజయాలను చవిచూడ వలసి వచ్చిందని మరిచిపోతారు. తప్పులనుండి నేర్చుకుంటూ , ఓటముల నుండి గుణపాఠాలు గ్రహించుకుంటూ కార్మిక వర్గం , దాని పార్టీ నిరంతరాయంగా , దృఢచిత్తంతో , మొండి పట్టుదలతో అణచివేతకు గురవుతున్న అన్ని సామాజిక వర్గాలకు , సెక్షన్లకు అగ్రగామిగా నిలబడి బూర్జువాజీ కు వ్యతిరేకంగా పోరాటం చేసి మొదట ఒక దేశం లోనూ , అటు పిమ్మట పలు దేశాల్లోనూ సోషలిజాన్ని నిర్మిస్తుంది. అంతిమంగా పెట్టుబడిదారీ విధానాన్ని , సామ్రాజ్యవాదాన్ని , అన్ని రకాల ప్రతిక్రియవాదాన్ని ఓడించి ప్రపంచవ్యాపితంగా సామ్యవాదాన్ని స్థాపిస్తుంది.అంతిమంగా అన్ని ఆవశ్యక పరిస్థితులు పరిపక్వమైనప్పుడు , సమాజం ఎట్టకేలకు తన పతాకంపై 'ప్రతి ఒక్కరూ తమ శక్తి , సామర్థ్యాలకు అనుగుణంగా , ప్రతి ఒక్కరికీ వారి అవసరాలకు అనురూపంగా ' అని రాసుకోవచ్చు. కాబట్టి ఈ వార్షికోత్సవాలను జరుపుకునే సందర్భంలో మార్క్సిజం/ఎంఎల్ఎం లకు ప్రత్యామ్నాయం లేదని మరొక్క సారి ఎలుగెత్తి చాటుదాం. కార్మిక వర్గ పార్టీకి/నాయకత్వానికి ప్రత్యామ్నాయం లేదు! విప్లవానికి ప్రత్యామ్నాయం లేదు! సోషలిజం, కమ్యూనిజాలకు ప్రత్యామ్నాయం లేదు!

వీటిలో మూడు వార్షికోత్సవాలను-అంటే శ్రామిక వర్గ సాంస్కృతిక విప్లవపు అర్ధశతాబ్ది ఉత్సవాలు ,బోల్షివిక్ విప్లవపు శతాబ్ది ఉత్సవాలు , కార్ల్ మార్క్స్ ద్విశత జయంతి ఉత్సవాలను ప్రపంచ వ్యాపితంగా అన్ని దేశాల కార్మిక వర్గం జరుపుకుంటుంది. మన పార్టీ అయిన భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) అంతర్జాతీయ శ్రామిక వర్గపు డిటాచ్ మెంట్. అది మార్క్సిజం-లెనినిజం-మావోయిజం మార్గదర్శకత్వంలో పని చేస్తుంది. ఈ సిద్ధాంతాన్ని నిర్దిష్ట విప్లవ ఆచరణకు సృజనాత్మకంగా అన్వయిస్తుంది. అది మితవాద అవకాశవాదం , అతివాద ఒంటెత్తుపోకడలతో సహా అన్ని రకాల రివిజనిజానికి వ్యతిరేకంగా నిర్విరామంగా పోరాటం చేస్తుంది. ప్రపంచ సోషలిస్టు విప్లవంలో అవిభాజ్యమైన భాగంగా ఉన్న భారత దేశపు నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతంగా పరిపూర్తి చేయడానికి దీర్ఘకాలిక యుద్ధంలో నిమగ్నమై ఉంది. ఈ ఉత్సవాలను జరుపుకోవటంలో సిపిఐ(మావోయిస్టు) అంతర్జాతీయ కార్మిక వర్గంతో చేతులు కలుపుతుంది.ఎంఎల్ఎం ను ఎత్తిపట్టి , కాపాడి , అనుసరించి ,దానిని అన్వయించి మన దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడమ్ కోసంఇతర అన్ని నిజమైన మావోయిస్టు పార్టీలు , సంస్థలు , వ్యక్తులతో కలిసి ఈ మూడు గొప్ప ప్రపంచ స్థాయి విప్లవాత్మక కార్మికవర్గ దినాలను జరుపుకోవడం మన కర్తవ్యం.ఈ విప్లవదినాలను జరుపుకోవడం అంటే, మార్క్సిజపు విప్లవ సారాన్ని గ్రహించడం, గత కాలపు విజయవంతమైన కార్మిక వర్గ విప్లవాల స్ఫూర్తిని అనుకరించడం , అంతర్జాతీయ కార్మిక వర్గపు పాజిటివ్ , నెగెటివ్ అనుభవాల నుండి నేర్చుకోవడం,మన ఓటములు , తప్పుల నుండి గుణపాఠాలు తీసుకోవడం , కొత్త సామాజిక , విప్లవకర పరిస్థితులలో సామ్రాజ్యవాదానికి, సకల ప్రతిక్రియావాదానికి వ్యతిరేకంగా పోరాడుతూ, మన దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడంకోసం మన శక్తి సామర్థ్యాలపై ఆధారపడి సాహసోపేతంగా ముందుకు సాగడం.

అందువల్ల, మన పార్టీ ఉన్న చోటల్లా మన శక్తి సామర్థ్యాలకు అనుగుణంగా ఈ చారిత్రక దినాలను మనం జరుపుకోవాలి. అన్ని పార్టీ యూనిట్లు సన్నాహాలు చేసుకొని , తమ శక్తినంతా వినియోగించి ఈ ఉత్సవాలలో క్రియాశీలంగా , చురుకుగా పాల్గొనాలని ప్రజలకు పిలుపునివ్వాలి.మహత్తర సాంస్కృతిక విప్లవ 50వ వార్షికోత్సవాలను ఈ సంవత్సరం16మే నుండి 22మే వరకు, నక్సల్బరి సాయుధ తిరుగుబాటుకు చెందిన 50వ వార్షికోత్సవాలను 23మే నుండి 29 వరకు , బోల్షివిక్ విప్లవ శతాబ్ది వార్షికోత్సవాలను 2017లో 7 నుండి 13 మే వరకు , అంతర్జాతీయ కార్మిక వర్గ మార్క్సిస్టు మహోపాధ్యాయులు కార్ల్ మార్క్స్ ద్వి శతాబ్ది జయంతి ఉత్సవాలను 2018 లో 5 నుండి 11 మేవరకు గొప్ప విప్లవోత్సాహంతో, విప్లవ స్ఫూర్తితో నిర్వహించాలని పిలుపునిస్తున్నాం! ఏదేని కారణం వల్ల ఈ దినాలను పైన పేర్కొన్న తేదీలలో జరుపుకోవడం సాధ్యం కాకపోతే ఆయా సంవత్సరాలలో ఎప్పుడైనా జరుపుకోవలసిందిగా పిలుపునిస్తున్నాం.

(అనివార్య కారణాల వల్ల శ్రామిక వర్గ సాంస్కృతిక దినోత్సవం జరుపుకోవడం గురించి పిలుపు నివ్వడంలో జరిగిన జాప్యానికి కేంద్ర కమిటీ విచారం వ్యక్తం చేస్తోంది. అందువల్ల సాంస్కృతిక విప్లవ ప్రాధాన్యతను అందరి లోకి తీసుకెళ్ళడానికి మే 2016 నుండి మే 2017 వరకు ఈ దినాన్ని జరుపుకోవాలి). ఈ ఉత్సవాలను క్యాంపెయిన్ల రూపంలోనూ, వార్షికోత్సవ వారాలుగానూ జరుపుకోవాలి.

కామ్రేడ్స్,

ప్రపంచ పెట్టుబడిదారీ విధానం అతి తీవ్రమైన ఆర్థిక , రాజకీయ సంక్షోభాలకు , ఉత్పత్తి శక్తుల వినాశనానికి , దోపిడీ , అణచివేతలు తీవ్రతరం కావడానికి , ప్రపంచవ్యాప్తంగా పరాన్నభుక్కు యుద్ధాలు చెలరేగడానికి కారణమవుతున్నది. సామ్రాజ్యవాదపు ఉక్కు కౌగిలిలో అత్యధిక దేశాలు , జాతులు , ప్రజలు నలిగిపోతుండడంతో ప్రజలలో తీవ్ర నిరసన , ప్రతిఘటన పెరుగుతున్నాయి. రాబోయే సామాజిక తిరుగుబాట్లను తలుచుకొని ప్రపంచ వ్యాప్తంగా ప్రతిక్రియావాదులు , వారి సంస్థలు భయభీతులకు లోనవుతున్నాయి. అందువల్ల కుతకుతలాడుతున్న సామాజిక అసంతృప్తిని చల్లార్చి , వాటిని తప్పు తోవ పట్టించడానికి ఎంఎల్ఎంకు , సామ్యవాద విప్లవాలకు , నూతన ప్రజాస్వామిక విప్లవాలకు , జాతి విముక్తి పోరాటాలకు , అన్ని రకాల ప్రజా పోరాటాలకు వ్యతిరేకంగా విభిన్న అణచివేత చర్యలు , మోసపూరిత చర్యలు చేపడుతున్నారు. అటువంటి స్థితిలో శత్రువును సైద్ధాంతిక , రాజకీయ , సైనిక తదితర అన్ని రంగాలలో ఎదుర్కోవడం మన లక్ష్యంగా ఉండాలి. రాబోయే నాలుగు వార్షికోత్సవాలను ఇందుకై వినియోగించుకోవాలి. ఈ సందర్భాలను మనం మన దేశపు కార్మికులను , రైతాంగాన్ని , విద్యార్థులను , యువకులను , మేధావులను , దళితులు , ఆదివాసీలు,అణచవేతకు గురవుతున్న జాతులు , మతపరమైన మైనారిటీలను , శ్రమజీవులలోని ఇతర సెక్షన్లను సైద్ధాంతికంగా, రాజకీయంగా ఎడ్యుకేట్ చేయడానికి ఉపయోగించుకోవాలి. సమయానికి అనుగుణంగా లేచి

నిలబడాలని, ఏకమయ్యి బలంగా సంఘటితమై పాలక వర్గాల దాడిని అన్ని విధాలుగా తిప్పికొట్టాలని పిలుపునివ్వాలి. నూతన ప్రజాస్వామిక విప్లవంలో పాలు పంచుకోవాలనీ , కొనసాగుతున్న ప్రజాయుద్ధంలో పెద్ద యెత్తున మిలిటెంట్ గా పాల్గొనాలని ప్రజలకు పిలుపునివ్వాలి. శ్రమజీవుల విముక్తికై నూతన ప్రజాస్వామిక విప్లవం ఒక్కటే మార్గమనే సందేశం వారిలో విస్తృతంగా ప్రచారం చేయాలి.

బ్రాహ్మణవాద హిందూ ఫాసిజం భారత పాలకవర్గాల , సామ్రాజ్యవాదుల ప్రయోజనాలను పెద్ద ఎత్తున నెరవేరుస్తూ కమ్యూనిజం పైన,అన్ని ప్రజాస్వామిక సిద్ధాంతాలు, ఉద్యమాలు, సంస్కృతులు, విలువలు, ఆకాంక్షలు, ఆచరణలపైనా, బహిరంగంగా, పార్లమెంటరీ ముసుగులో దాడిచేస్తున్న ప్రస్తుత తరుణంలో దీనికి మరింత ప్రాముఖ్యత ఉంది.

ఈ వార్షికోత్సవాలను నిర్వహించేందుకు మనం రెండురకాల కార్యక్రమాలు నిర్వహించాలి. మొదటిరకం కార్యక్రమాలు మనపార్టీ, పిఎల్‌జిఎ, విప్లవ ప్రజాకమిటీలు, ప్రజా సంఘాలు గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే కార్యక్రమాలు. రెండవరకం బహిరంగ ప్రజాసంఘాలు స్వతంత్రంగానూ లేదా ఇతర విప్లవ ప్రజాస్వామిక సంస్థలు , వ్యక్తులతో కలిసికాని, ముఖ్యంగా పట్టణాల్లో నిర్వహించే బహిరంగ చట్టబద్ధ కార్యక్రమాలు.

నక్సల్బరీ తిరుగుబాటు యాభయ్యవ వార్షికోత్సవానికి అంతర్జాతీయ ప్రాముఖ్యత ఉన్నప్పటికీ అది ప్రధానంగా మనదేశంలో కొనసాగుతున్న దీర్ఘకాలిక ప్రజాయుద్ధానికి సంబంధించినది. మనం అవసరమైన ప్రయత్నాలు , చొరవతో చేసి , తగు పట్టువిడుపులు చూపిస్తే మావోయిస్టు అనుకూల , రాడికల్ , ప్రజాస్వామిక పార్టీలు , సంస్థలు , వ్యక్తులు అఖిల భారత స్థాయిలోనూ , రాష్ట్రాల స్థాయిలోనూ సంయుక్తంగా మనతో కలిసి ఉత్సవాలు నిర్వహించడానికి ముందుకు రావచ్చు. ఇతర శక్తులతో కలిసి నిర్వహించటానికి ప్రాముఖ్యత ఉన్నప్పటికీ నక్సల్బరి అంతస్సారపు ప్రాముఖ్యతను తగ్గించనివారితో మాత్రమే మనం కలవటం మంచిది. ప్రస్తుతం కొనసాగుతున్న విప్లవ , ప్రజాస్వామిక ఉద్యమాలకు మద్దతుగా ఉండేవారు అయిఉండాలి. వీటిని దృష్టిలో ఉంచుకొని , వీలయినంత ఎక్కువ మంది భాగస్వాములయ్యేలా చూడాలి. విభిన్నదేశాల్లో ఉన్న నిజమైన కార్మికవర్గ పార్టీలు, సంస్థలు, వ్యక్తులు, భారత విప్లవపు మిత్రులు, శ్రేయోభిలాషులు , మద్ధతుదారులు భారతదేశంలో కొనసాగుతున్న దీర్ఘకాలిక ప్రజాయుద్ధ నేపథ్యంలో నక్సల్బరి యాభయ్యవ వార్షికోత్సవాన్ని జరపవలిసిందిగా మా కేంద్ర కమిటీ పిలుపునిస్తోంది.

నిజమైన మార్క్సిస్టులతోపాటు రివిజనిస్టులుకూడా శ్రామికవర్గ సాంస్కృతిక విప్లవపు అర్ధ శతాబ్ది ఉత్సవాలను, బోల్షివిక్ విప్లవ శతాబ్ది ఉత్సవాలను మార్క్స్ జయంతి ద్విశతాబ్ది ఉత్సవాలను జరుపుతారు. కాబట్టి నక్సల్బరీ వార్షికోత్సవం కన్నా విశాల ప్రాతిపదికన మరెన్నో శక్తులను కదిలించి పై ఉత్సవాలను జరపడానికి అవకాశం ఉంది. అయితే మనం పాత రాజ్యాన్ని బలప్రయోగం ద్వారా ధ్వంసం చేయడం అనివార్యం అనీ , వర్గరహిత సమాజాన్ని ,

కమ్యూనిజాన్ని స్థాపించే దిశలో పయనించేందుకు కార్మిక వర్గ నియంతృత్వం లోనే సోషలిజాన్ని నిర్మించగలమనే మార్క్స్ కీలక బోధనను ఎత్తిపట్టే మార్క్సిస్టు, ప్రజాస్వామిక శక్తులతోనే కలవాలి. మార్క్సిజపు ఈ కీలక బోధనను దాని నిజమైన స్ఫూర్తిలో మొదట లెనిన్ స్టాలిన్ ల నాయకత్వంలో రష్యాలో ఆచరణలో పెట్టారు. ఈ బోధనను ప్రపంచంలోని రివిజనిస్టులు, నయా రివిజనిస్టులు నిరాకరించి పెట్టుబడిదారుల , సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకోసం మార్క్సిజపు ముసుగులోనే మార్క్సిజంపై పోరాడుతారు. ఈరోజు అన్ని దేశాలలోనూ ఇటువంటి శక్తులు ఉనికిలో ఉన్నాయి. కార్మికవర్గంవిప్లవ పథంలో ముందుకు సాగడాన్ని ఆ శక్తులు నిరోధిస్తాయి. మన దేశంలో సిపిఐ , సిపిఎం వంటి అవకాశవాదులు కూడా మార్క్స్ యొక్క ఈ మౌలిక బోధనకు కట్టుబడిఉండరు. కాబట్టి ఈ ఉత్సవాల కోసం ఆ శక్తులతోపార్టీల బ్యానర్ కింద కలవకుండా చూడాలి. మనపార్టీ శ్రేణులు , ప్రజలలో ఒక స్పష్టత , ధైర్యం, ఐక్యత లేకుండా మన శత్రువుకు వ్యతిరేకంగా జరిపే పోరాటంలో ముందుకు సాగలేమని , అలా చేయలంటేఅన్ని రకాల అవకాశవాదానికి వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం చేయడం తప్పనిసరి అని గుర్తించడం అవసరం. అయితే ఆ పార్టీలకు మద్ధతు తెలుపుతూ కూడా మార్క్స్ బోధనల , బోల్షివిక్ విప్లవ , శ్రామికవర్గ సాంస్కృతిక విప్లవాల అంతస్సారాన్ని ఎత్తిపట్టే మేధావులను ఈ కార్యక్రమాలకు ఆహ్వానించవచ్చు.

శ్రామికవర్గ సాంస్కృతిక విప్లవ అర్ధశతాబ్ది , బోల్షివిక్ విప్లవ శతాబ్ది , మార్క్స్ జయంతి ద్విశతాబ్ది ఉత్సవాలను ప్రపంచ వ్యాప్తంగా జరుపుకొంటారు. కాబట్టి భారతదేశంలో కూడా ఏదైనా ఒక పట్టణంలో కనీసం ఒక అంతర్జాతీయ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రయత్నాలు చేయాలి. అందులో పాల్గొనేవారందరికీ అనుకూలమైన తేదీలలో దానిని నిర్వహించాలి. అట్లాగే నిజమైన విప్లవశక్తులు ఇతర దేశాల్లో నిర్వహించే ఈ కార్యక్రమాల్లో భారత విప్లవకారులు కూడా పాల్గొనాలి.

మనం ఈ ఉత్సవాలను నిర్వహించకుండా నిరోధించేందుకు శత్రువు పట్టణాల్లోనూ , గ్రామీణ ప్రాంతాల్లోనూ అన్నిరకాల ఆటంకాలు సృష్టించడానికి ప్రయత్నిస్తాడు. అటువంటి విచ్ఛిన్నకర ప్రయత్నాలు జరిగినప్పటికీ మన కార్యక్రమాలను విజయవంతంగా జరుపుకోనేందుకు సన్నాహాలను చేసుకోవాలి. అందుకు తగిన విధంగానే ఆచరణ సాధ్యమయ్యే పథకాలను మాత్రమే వేసుకోవాలి. మనప్రజా పునాది పై ఆధారపడి ప్రజలను కదిలించి పట్టణ ప్రాంతాల్లో బహిరంగ సభలు , హాలు సమావేశాలు , సెమినార్లు నిర్వహించాలి. ఎంఎల్ఎను , ప్రస్తుత పరిస్థితులలోనూ , భవిష్యత్తులోనూ దానికుండే ఔచిత్యాన్ని , పార్టీ సైద్ధాంతిక , రాజకీయ పంథాను విశాల ప్రజానీకంలోకి తీసుకెళ్లటం అన్ని కార్యక్రమాల లక్ష్యంగా ఉండాలి. ఆర్థికవాదం , సంస్కరణవాదం , పార్లమెంటరీవాదం , పోస్ట్ మాడర్నిజమ్ వంటి బూర్జువా,పెట్టీ బూర్జువా సిద్ధాంతాలకు , ప్రత్యామ్నాయంగా ఎంఎల్ఎం ను నిలబెట్టాలి. ప్రపంచ కార్మికవర్గపు ఆవశ్యకతను, రష్యా , చైనా విప్లవాలు సాధించిన అపూర్వమైన ప్రపంచ ప్రాముఖ్యత కలిగిన విజయాలను ,

తరువాతికాలంలో పార్టీ నాయకత్వం లోనుండే పుట్టిన రివిజనిస్టులు , రెనగేడ్లు, పెట్టుబడిదారీ మార్గీయులు విద్రోహం చేసినప్పటికీ మానవజాతి చరిత్రలో అవి సాధించిన మహత్తర విజయాలను ఎత్తిపట్టాలి.

రష్యా , చైనా తదితర , సోషలిస్టు/నూతనప్రజాస్వామిక దేశాలు కూలిపోవడం వెనుక ఉన్న కారణాలను , భవిష్యత్తులో మళ్ళీ ఆ రకంగా తిరోగమించకుండా ఉండేందుకు చేపట్టవలిసిన చర్యలను లోతుగా , సమగ్రంగా చర్చించాలి. ఉత్పత్తికోసం జరిగే పోరాటం , వర్గపోరాటం , శాస్త్రీయ పోరాటాలపై ఆధారపడి ఉద్భవించిన కార్మిక వర్గపు శాస్త్రీయ సిద్ధాంతంపై మన దృష్టికోణాన్ని , కార్మికవర్గ నాయకత్వ పద్ధతి , పని శైలులను అవలంబించవలిసిన అవసరాన్ని, వర్గపంథా, ప్రజాపంథాలను ఆచరించవలిసిన తీరును విశాల ప్రజానీకం ముందు ఉంచాలి.

దానికితోడు భారత విప్లవోద్యమం సాధించిన విజయాలను పార్టీ , పిఎల్‌జిఏ , ప్రజారాజ్యాధికార అంగాలు/విప్లవప్రజా కమిటీలు , విప్లవప్రజాసంఘాలు పెద్ద ఎత్తున ప్రజలకు వద్దకు తీసుకెళ్ళాలి. ఈ వార్షికోత్సవాలా సందర్భంలో పార్టీ ప్రాధమిక యూనిట్లతో సహా పైనుండి కింది దాకా పార్టీ కమిటీలు ప్రజాసంఘాలు , ఐక్య సంఘటనలలోని పార్టీ ఫ్రాక్షన్లు ఎంఎల్ఎం , బోల్షివిక్ విప్లవం , శ్రామికవర్గ సాంస్కృతిక విప్లవం , మన దేశంలోని నూతన ప్రజాస్వామిక విప్లవాలను సైద్ధాంతికంగా అధ్యయనం చేయాలి. రాజకీయ తరగతులు నిర్వహించాలి. పార్టీ , మిలీషియా, ప్రజాసంఘాలు నూతన శక్తులతో తమ బలాన్ని పెంపొందించుకోవడం కోసం కొత్తగా భర్తీ చేసుకోసే క్యాంపెయిన్లను నిర్వహించాలి.

గెరిల్లా జోన్లలో కాగడాల ప్రదర్శనలు , సాయుధ ప్రదర్శనలు , ర్యాలీలు , బహిరంగసభలు , గ్రూపు సమావేశాలు వంటివి నిర్వహించాలి. మన కార్యక్రమాలను భగ్నం చేయడానికి శత్రువు దాడి చేసే అవకాశం ఉన్నందున రక్షణకోసం చేపట్టవలిసిన అన్ని చర్యలు చేపట్టాలి. అట్లాగే రహస్య పని పద్దతులను పాటించాలి. అదేవిధంగా భావసారూప్యత కలిగిన శక్తులను , ప్రజలను కదిలించి పట్టణాలలో కూడా ర్యాలీలు , హాలు మీటింగులు , బహిరంగ సభలు, సదస్సులు మొదలగునవి నిర్వహించాలి. మన పార్టీ, పిఎల్‌జిఏ, విప్లవ ప్రజా కమిటీలు, విప్లవ ప్రజాసంఘాలు, ప్రచార సామగ్రిని తయారుచేయాలి. మీడియాకు ఇంటర్వ్యూలు ఇవ్వాలి. సైద్ధాంతిక , రాజకీయ పుస్తకాలను ప్రచురించాలి. పత్రికల ప్రత్యేక సంచికలు తేవాలి. విప్లవ సిద్ధాంతం , విప్లవ చరిత్రల పుస్తకాలను ముద్రించాలి/పునర్ముద్రించాలి. వివిధరకాలైన ప్రచార సామగ్రి ,ప్రచురణలు ప్రజలు సులభంగా అర్థం చేసుకొనేలా , సులభమైన, సృజనాత్మకమైన శైలిలో ఉండాలి. ప్రజాసంఘాలలోని ఫ్రాక్షన్లు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టి , చొరవను ప్రదర్శించాలి. ఎంఎల్ఎం , రష్యా విప్లవం , శ్రామికవర్గ సాంస్కృతిక విప్లవం , మన పార్టీ చరిత్రల పట్ల అవగాహన పెంపొందించేలాక్యాడర్లకు, కార్యకర్తలకు సులభంగా అర్థం అయ్యే శైలిలో రాస్తూ పుస్తకాలు , బుక్ లెట్ లు , వ్యాస

సంకలనాలు తేవడానికి ప్రత్యేక శ్రద్ధపెట్టాలి. నాలుగు వార్షికోత్సవాల ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని పార్టీ సైద్ధాంతిక రాజకీయ స్థాయిని పెంపొందించేలా మనం శ్రద్ధ వహించాలి.

విప్లవం అంటే కార్మికుల , శ్రమ జీవుల పండుగ. వారి సాహసోపేత త్యాగాల ఫలాలే విప్లవం సాధించే విజయాలు. రాబోయే వార్షికోత్సవాలు కూడా శ్రమజీవులకుపర్వదినాలే. కాబట్టి, మన ప్రచారంలోను, కార్యక్రమాలను నిర్వహించడం లోనూ, వారిని కదిలించడం లోనూ వారి క్రియాశీలక భాగస్వామ్యాన్ని పెంచాలి. వీలయినంత ఎక్కువగా ప్రజలు ఇందులో భాగస్వాములయ్యేలా చేసి ఈ సందర్భాలను వారు తమ స్వంతం చేసుకునేలా , దేశంలో కొనసాగుతున్న విప్లవ యుద్ధంలో వారు తమ పాత్రను పెంచుకునేలా తీవ్రంగా కృషి చెయ్యాలి.

కామ్రేడ్స్,

వర్గరహిత సమాజాన్ని స్థాపించడం కోసం కష్టభూయిష్టమైన మార్గం గుండా శత్రువుకు వ్యతిరేకంగా వేలాది యుద్ధాల్లో అసంఖ్యాక జన బాహుళ్యాన్ని నడిపించే చారిత్రక బాధ్యత అంతర్జాతీయ కార్మిక వర్గ భుజస్కంధాలపై ఉంది. అజేయమైన నేటి మార్క్సిజం- ఎంఎల్ఎంను- ధరించి అది తన చారిత్రక కర్తవ్యాన్ని పరిపూర్తి చేసేందుకు ముందుకు సాగుతుంది. అంతర్జాతీయ కార్మిక వర్గపు డిటాచ్ మెంట్ గా మన పార్టీ మహత్తర నక్సల్బరి సాయుధ రైతాంగ తిరుగుబాటు కాలం నుండి గత యాభై ఏళ్ళుగా దీర్ఘకాలిక సాయుధ పోరాటంలో ఎన్నో ఆటుపోట్లను , ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ముళ్ళ దారిగుండా సాగుతూనే ఎన్నో గణనీయమైన విజయాలను సాధించింది. ఎంఎల్ఎంను మన దేశ నిర్దిష్ట పరిస్థితులకు సృజనాత్మకంగా అన్వయించడం ద్వారా సామ్రాజ్యవాదులతో కుమ్మక్కై పాలక వర్గాలు నెరపుతున్న ఫాసిస్టు నిర్బంధాన్ని తిప్పికొడుతూ వేలాది అమరుల రక్త తర్పణం ద్వారానే ఈ విజయాలు సాధించాము. సాధించిన ఈ విజయాలను ఎత్తిపట్టి, కాపాడేందుకు, వాటి నుండి ప్రేరణ పొంది ప్రజాయుద్ధంలో మరింత పురోగతి సాధించేందుకు రాబోయే ఉత్సవాలను ఉపయోగించుకోవాలి. పార్టీని , ప్రజలను ఎంఎల్ఎంతో సుసజ్జితులను చేసి , ఎడ్యుకేట్ చేసి మలచటానికి ఈ సందర్భాలను ఉపయోగించుకోవాలి. సకారాత్మక , నకారాత్మక అనుభవాలను , మన ఆచరణలో జరిగిన తప్పులనుండి నేర్చుకున్న పాఠాలను ప్రజల ముందు ఉంచాలి. ఈ వార్షికోత్సవాల ద్వారా పార్టీ , పిఎల్‌జిఏ, విప్లవ ప్రజా కమిటీలు , ప్రజా సంఘాలు , మిత్ర శక్తులు ప్రజల ఉత్సాహాన్ని , పోరాట స్ఫూర్తిని పెంపొందించడానికి కృషి చేయాలి. మనం మిత్ర శక్తుల , ప్రజల విశ్వాసాన్ని చూరగొనడానికి , వారిని మన వైపు గెలుచుకోవడానికి ప్రయత్నించాలి. తద్వారా ఉమ్మడి శత్రువుకు వ్యతిరేకంగా బలంగా , మరింత విశాల ప్రాతిపదికన ఐక్య పరచవచ్చు. దోపిడి, అణచివేత , వెట్టి , బానిసత్వాల సంకెళ్ళ నుండి విముక్తి పొందడానికి నూతన ప్రజాస్వామ్యం , సోషలిజం , కమ్యూనిజం మాత్రమే ఏకైక ప్రత్యామ్నాయమని ప్రచారం చేయడానికి సకల ప్రయత్నాలు చెయ్యాలి. గొప్ప

అంతర్జాతీయ కార్మిక వర్గ నాయకులైన మార్క్స్ , ఎంగెల్స్, లెనిన్, స్టాలిన్ ,మావో లు మనకు చూపిన మార్గం ఇదే. బోల్షివిక్ విప్లవం , చైనా విప్లవం , నక్సల్బరీలు మన ముందు పరచిన మార్గం ఇదే. ఈ పథాన ముందుకు సాగుతూ ఉంటామని మనం ఈ నాలుగు ఉత్సవాల సందర్భంలో పునశ్శపథం చేద్దాము. ఈ పిలుపును ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలనీ, ప్రజల క్రియాశీలక భాగస్వామ్యంతో ఈ వార్షికోత్సవాలను విజయవంతంగా జరపాలని మేము అన్ని పార్టీ యూనిట్లకు, సభ్యులకు పిలుపునిస్తున్నాం.

16 మార్చ్ 2016


గణపతి

కేంద్రకమిటీ కార్యదర్శి

సిపిఐ(మావోయిస్టు)